క్లుప్తంగా

ఆరోగ్య కేంద్రం ప్రారంభం


ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

కనిగిరి రూరల్: మండలంలోని కలగట్ల పంచాయతీలో రూ. 20.60 లక్షలతో నిర్మించిన ఆరోగ్య కేంద్రం భవనాన్ని మంగళవారం రాత్రి ఎమ్మెల్యే బుర్రా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల పాలన చేరువ చేయాలనే ఉన్నత లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను అమలు చేశారన్నారు. ప్రజా ఆరోగ్య రక్షణే ధ్యేయంగా గ్రామాల్లో హెల్త్ క్లీనిక్‌లు, ఆరోగ్య సురక్ష, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నిర్మించినట్లు చెప్పారు. సర్పంచ్ మునగల కోటమ్మ, మునగల బ్రహ్మారెడ్డి, పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, సానికొమ్ము రంగ నాయకులరెడ్డి, అడివిరెడ్డి, అట్లా మాలకొండయ్య, రవీంద్ర, అడివి మాలకొండారెడ్డి స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

3న మహాపుష్పయాగం

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో డిసెంబర్ 3వ తేదీ ఆదివారం రాత్రి 7 గంటలకు నారాయణ స్వామికి, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమహా విష్ణువు ఉత్సవ మూర్తులకు మహాపుష్ప యాగం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ గణపం రమణారెడ్డి, చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణలు తెలిపారు.

పశు పోషకులకు హెల్త్ కార్డుల పంపిణీ


హెల్త్ కార్డులు పంపిణీ చేస్తున్న డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి

హనుమంతునిపాడు: మండల పరిధి వేములపాడు పశు వైద్యశాలలో మంగళవారం 90 మంది పశు కాపరులకు పశు హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో పశు పోషకులందరికీ హెల్త్ కార్డులు మంజూర్ చేస్తున్నామన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి


కనిగిరి రూరల్: నాణ్యతతో, మెనూ ప్రకారం రోగులకు భోజనం అందించాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో భోజన పథకాన్ని చైర్మన్ గఫార్ అకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వైద్యశాలల్లో రోగుల భోజన వసతి కల్పిస్తున్నట్లు చెప్పారు. మెనూ అమలులో నిర్లక్ష్యం వహించినా, నాణ్యత లోపించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్యశాల సూపరింటెంట్ అబ్దుల్ కలాం, వైద్యాధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు దాసరి మురళీ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వాసవీమాత గ్రామోత్సవం


గ్రామోత్సవంలో వాసవీమాత ఉత్సవమూర్తి

పామూరు: స్థానిక వాసవీమాత ఆలయంలో 3 రోజులపాటు మహాకుంభాషిషేకం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సోమవారం రాత్రి వాసవీమాత ఉత్సవ మూర్తికి గ్రామోత్సవం వైభవంగా సాగింది. గ్రామోత్సవంలో కేరళవాయిద్యాలు, కళారాలు, బాణాసంచా కాల్చడం ప్రత్యేక ఆకర్షణగా నిలవగా ఈ ఉత్సవం మంగళవారం వేకువజామువరకు సాగింది.

లింగ వివక్షను రూపుమాపాలి


ర్యాలీ నిర్వహిస్తున్న ఏపీఎం, పొదుపు మహిళలు

పామూరు: లింగ వివక్షను రూపుమాపడంతో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వైఎస్సార్ క్రాంతిపథం ఏపీఎం రజనీకుమారి అన్నారు. పామూరులో మహిళాసమాఖ్య మండల అధ్యక్షురాలు బీబీజాన్ అధ్యక్షతన మంగళవారం ప్రభుత్వం లింగ వివక్షత నిర్మూలనపై చేపడుతున్న విధానాలను వివరించి లింగవివక్ష నిర్మూలనపై అవగాహన ర్యాలీని నిర్వహించారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్


సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్


సంక్షేమ పథకాల డిస్‌ప్లేను ఆవిష్కరిస్తున్న చైర్మన్ గఫార్, నాయకులు

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాలు అందచేస్తున్నట్లు ఎమ్మెల్యే, ఎన్జీరంగా వర్శిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని పోలవరం సచివాలయం పరిధిలోని గ్రామాల్లో మంగళవారం రాత్రి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ అర్హతే ప్రమాణికంగా జల్లెడ పట్టి మరీ ప్రతి ఇంట్లో సంక్షేమ ఫలాలు అందచేస్తున్నట్లు చెప్పారు. కరోనా కష్ట కాలంలో సైతం నవరత్నాల పథకాలతో ప్రజలను ఆదుకున్నత ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థతో అధికారులను ప్రజల వద్దకే చేర్చి ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే బుర్రా ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి, బుక్‌లెట్‌ను అందచేశారు. స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే బుర్రాకు వివరించగా తక్షణ పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. తొలుత ఎమ్మెల్యే బుర్రాను సర్పంచ్ మునగల కోటమ్మ, మునగల బ్రహ్మారెడ్డి, పార్టీ పట్టణ, అడివిరెడ్డి, మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, సానికొమ్ము రంగనాయకులరెడ్డి, పాలూరి రవీంద్ర, అట్లా మాలకొండయ్య, అడివి మాలకొండయ్య స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు ఆలూరు సురేష్ కుమార్, అట్లా మాలకొండయ్య, ఆలూరి ఆంజనేయులు, పాలూరి వెంకట్‌రెడ్డి, సుద్దా శ్రీను, రవీంద్ర, గుండా బత్తుని ఫిరిమేల్, ఆలూరి యేసయ్య, ఆలూరి మాధవ, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డినే మరలా సీఎం కావాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక 12వ సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం కౌన్సిలర్ పసుపులేటి దీప, పి అరుణోదర్‌ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. తొలుత సంక్షేమ పథకాల డిస్‌ప్లేను, పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, పార్టీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పెరుగు మురళీకృష్ణా, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, సీహెచ్ కిషోర్, పార్టీ యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, కోఆప్షన్ సభ్యుడు జి.అబ్రహం లింకన్, కౌన్సిలర్లు రామనబోయిన శ్రీను, దాసరి మురళీ, మన్సూర్ పాల్గొన్నారు.

సంక్షేమానికి అర్హతే ప్రామాణికం


హనుమంతాపురంలో సంక్షేమ పథకాలు అవిష్కరిస్తున్న మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి


చెన్నపునాయునిపల్లెలో పథకాల లబ్ధి బోర్డ్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిదులు


మాలపాడులో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న నాయకులు

సీఎస్‌పురం (పామూరు): అర్హతే ప్రామాణికంగా పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు ఈఓపీఆర్‌డీ కె.సుందరరామయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య అన్నారు. మండలంలోని చెన్నపునాయునిపల్లె సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి వివరాలతో కూడిన ప్రదర్శన బోర్డ్‌ను ఆవిష్కరించారు. సింగిల్ విండో చైర్మన్ పెరుగు సుబ్బరామయ్య, పీఎస్.బుర్రి గురవయ్య, మానమహక్కుల చైర్మన్ డాక్టర్ గౌస్, వి.బైలు సర్పంచ్ దుద్దేల వెంగళరావు, మాజీ సర్పంచ్ నల్లి నరసింహులు, తమ్మిశెట్టి రమణయ్య పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తోందని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మండల సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం లింగంగుండ్ల గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన దేశానికే ఆదర్శనీయ మన్నారు. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మండల రైతు సంఘ నాయకులు శ్యామల సాంబిరెడ్డి, నోడల్ అధికారి షేక్ షరీఫ్, వైఎస్ ఎంపీపీ బెంజి, గృహ సారథుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, బీసీ సెల్ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వెలిగండ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం పాటించారని వైఎస్సార్‌సీపీ నాయకుడు వై నాగూర్‌యాదవ్ అన్నారు. మండలంలోని పి నాగులవరం సచివాలయం పరిధిలో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మానమ్మకం నువ్వే జగనన్న అనే డిజిటల్ బోర్డును ఆవిష్కరించి, మెటీరియల్‌ను అందజేశారు. పార్టీ జెండా ఆవిష్కరించారు.వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు,జాళ్లపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, నాయకులు మేడం ఆదిరెడ్డి, టి నాని, యెలికె నారాయణ, గంజి రవీంద్ర, కె వెంకట్రామయ్య, గోనా జేమ్సుపాల్గొన్నారు.


కాకర్లలో సంక్షేమ బోర్డును ప్రదర్శిస్తున్న ఎంపీపీ వెంకటరెడ్డి

సుపరిపాలనే ప్రభుత్వ లక్ష్యం

మద్దిపూడి: రాష్ట్రంలో సుపరిపాలనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎంపీపీల సంఘ జిల్లా అధ్యక్షుడు, మద్దిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కాకర్ల సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగనన్న కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సచివాలయ పరిధిలో అభివృద్ధి, సంక్షేమానికి రూ.20 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ కార్యక్రమ నిర్వహణపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని ఇన్‌చార్జి ఎంపీడీఓ సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శి డేవిడ్‌పై ఎంపీపీ మండిపడ్డారు. సర్పంచ్ మేళం శివన్నారాయణ, నాయకులు ఓగిరాల నారాయణరెడ్డి, మొల్లలప్రభాకర్ రెడ్డి, మునపాటి నర్సింహారావు, చీమల నర్సయ్య, దుడ్డు రాములు, మురళి, ఇనుకొల్లు మాదిరెడ్డి, సొంగా ఏసేబు తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు: మండలంలోని జమ్ములపాలెం సచివాలయంలో మంగళవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలో సంక్షేమం, అభివృద్ధికి రూ.22.70 కోట్లు ఖర్చు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈఓఆర్డీ నర్రా జగదీష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి అరుణకుమారి, సచివాలయ కన్వీనర్ దేవరంపాటి కవిత, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జరుగుమల్లి: పచ్చవ సచివాలయ పరిధిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం రూ.18.44 కోట్లు ఖర్చు చేసినట్లు ఎంపీపీ బెల్లం నిర్మల, మాజీ ఎంపీపీ బెల్లం సత్యన్నారయణ తెలిపారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ రామచంద్రరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బత్తిన మనోహర్, సర్పంచ్ కొండాబత్తిన కృష్ణయ్య, సింగిల్ విండో అధ్యక్షులు బ్రహ్మయ్య, నాయకులు అశోక్ బాబు, నూతలపాటి అశోక్, పాతూరి కోటేశ్వరరావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సింగరాయకొండ(జరుగుమల్లి): పాత సింగరాయకొండ సచివాలయ పరిధిలో సంక్షేమం, అభివృద్ధికి రూ.25.38 కోట్లు ఖర్చు చేసినట్లు వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్ రెడ్డి తెలిపారు. పార్టీ జెండా ఎగురవేశారు. సర్పంచి వల్లూరి రాజ్యలక్ష్మి, ఎంపీటీసీ ఝాన్సీ, సచివాలయ కన్వీనర్ సాయి కోటి, గాలి బుజ్జి, చిమట సుధాకర్ పాల్గొన్నారు.

కొండపి(జరుగుమల్లి): కొండపి మండలంలోని గోగినేనివారిపాలెంలో సంక్షేమం, అభివృద్ధికి రూ.12.75 కోట్లు ఖర్చు చేసినట్లు నోడల్ అధికారి ఈఓఆర్డీ వై.వేణు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీత, గ్రామ నాయకులు చింతల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరు: మాలపాడు సచివాలయ పరిధిలో సంక్షేమం, అభివృద్ధికి రూ.31.10 కోట్లు ఖర్చు చేసినట్లు జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవరావు, ఈఓఆర్డీ నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాల కోటిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, సిరిగిరి గోపాల్ రెడ్డి, వరికూటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పూలే అడుగుజాడల్లో నడవాలి


కనిగిరిలో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


పామూరులో నివాళులర్పిస్తున్న నేతలు

కనిగిరి రూరల్: మహాత్మా జ్యోతిరావ్ పూలే వర్ధంతిని మంగళవారం కనిగిరిలో నిర్వహించారు. వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, పార్టీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పెరుగు మురళీకృష్ణ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ సామాజిక అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి జ్యోతిరావ్ పూలే అని కీర్తించారు. సొసైటీ చైర్మన్ సంగు సుబ్బారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, కౌన్సిలర్లు వేల్పుల వెంకటేశ్వర్లు, దేవరాజ్, రామనబోయిన శ్రీను, దాసరి మురళీ, జానీ, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, చెరుకూరి చిన కాశయ్య, కంటు గురవయ్య, తొగురు పిచ్చయ్య, డాక్టర్ రసూల్ తదితరులు పాల్గొన్నారు. పూలే సేవా సమితి అధ్యక్షుడు దేపూరి వెంకటేశ్వర్లు, బీటీఏ జిల్లా అధ్యక్షుడు దద్దాల శ్రీనివాసులు, డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు పందిటి మోహన్, అక్కి పోగు ఆంటోని, చి వెంగయ్య, కే పెద్దన్న, కటికల ఆగస్టీన్, వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, పలుకూరి భాస్కర్, తదితరుల ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

పామూరు: మహాత్మా గోవిందరావ్ జ్యోతీరావ్ పూలే వర్ధంతి సందర్భంగా స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆ పార్టీ నేతలు నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు జొన్నలగడ్డ గోవిందయ్య, కో ఆప్షన్ సభ్యుడు షేక్.నాయబ్‌రసూల్, గట్లా విజయ భాస్కర్‌రెడ్డి, స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు షేక్.నాయబ్‌రసూల్, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, చింతం బాలిరెడ్డి, వేముల రాంబాబు, ఎస్.గోపాల్, పి.రామ్మూర్తి, మూలే బయ్యపురెడ్డి, వేముల వెంకట నారాయణ, గురుస్వామి పలువురు పాల్గొన్నారు.

వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి


వాలిచర్లలో మినుము పంటను పరిశీలిస్తున్న ఏఓ రమణ

హనుమంతునిపాడు: రబీలో సాగు చేసిన పంటలు మినుము, అలసంద, కంది, మిరప, వరి సాగు మంటలను వ్యవసాయాధికారి కేవీ రమణ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మినుము అసందపంటలో పల్లాకు తెగులు, పచ్చపురుగు, ఆకు ముడుత, తెగులున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెగుళ నివారణకు వ్యవసాయాధికారుల సూచనలు మేరకు క్రిమీ సంహారక మందులు పిచికారీచేయాలన్నారు. వరిలో దోమ నివారణకు మెట్రోజెన్ పిచికారీ చేయాలన్నారు. వ్యవసాయాధికారుల సూచనలు సలహాల మేరకు మందులు వాడాలన్నారు. ఆయన వెంట వీఏఏలు రబ్బాని, ఆంద్రా కాశయ్య, రైతులున్నారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం


హనుమంతాపురంలో సీసీ రోడ్డు చేయిస్తున్న సర్పంచ్ మధు

హనుమంతునిపాడు: మండల పరిధిలోని హనుమంతాపురం సచివాయల పరిధి నారాయిపల్లిలో మంగళవారం రూ.18 లక్షతో సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో సచివాలయ పరిధి గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.11 లక్షలు, జాతీయ గ్రామీణ ఉపాధి నిధులు రూ.7 లక్షలు పనులు జరుగుతున్నాయన్నారు. ఇప్పటి వరకు పంచాయతీలో రోడ్లు, ఇంటింటికీ కుళాయి, వాటర్ ట్యాంకులు, ప్రభుత్వ భవనాల పనులు ఇప్పటి వరకు రూ.3.65 కోట్లతో జరిగాయన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే ధ్యేయం

కొండపి(జరుగుమల్లి): బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే ధ్యేయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని కందుకూరు కార్మిక శాఖ అధికారి మేరీ సుజాత పేర్కొన్నారు. కొండపిలోని పలు హోటళ్లను మంగళవారం ఆమె తనిఖీ చేశారు. ఇద్దరు బాల కార్మికులను గుర్తించామన్నారు. వారిని బుధవారం ఒంగోలులోని లేబర్ కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. ప్రత్యేక బృందంలో ఐసీడీఎస్ అధికారి శ్యామూల్‌రాజ్, ఎస్సై శారాకుమారి పాల్గొన్నారు.

అనుమతి పొందిన బయో ఎరువులే అమ్మాలి

టంగుటూరు: అనుమతి లేని బయో పురుగు మందులు, ఎరువులను విక్రయిస్తే డీలర్లపై కఠిన చర్యలు తప్పవని ఏఓ స్వర్ణలత హెచ్చరించారు. టంగుటూరులోని పురుగు మందులు, ఎరువుల దుకాణాలను మంగళవారం ఆమె తనిఖీ చేశారు. గ్రేడ్-2, గ్రేడ్-3 అనుమతి పొందిన బయో పురుగు మందులు, ఎరువులు మాత్రమే విక్రయించాలని ఏఓ స్పష్టం చేశారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించిన వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలి

సింగరాయకొండ(జరుగుమల్లి): విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించాలని ఎంఈఓ బి.శివన్నారయణ హెచ్ఎంలకు సూచించారు. సింగరాయకొండ ఎమ్మార్సీలో పలు పాఠశాలల హెచ్ఎంలకు సమగ్ర శిక్షపై అవగాహన కల్పించారు. కాంప్లెక్స్ సమావేశాల గురించి చర్చించారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 ఎం. శ్రీనివాసరావు, హెచ్ఎంలు పాల్గొన్నారు.